క్లుప్తంగా

రూ.1.98 కోట్లతో రహదారి పనులు ప్రారంభం


రహదారి నిర్మాణానికి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు: మండలంలోని పాలకొండ – హడ్డు బంగి (పీహెచ్) రోడ్డు నుంచి లోతుగెడ్డ, సిరుసువాడ, కుంటిభద్ర, కుంటిభద్ర కాలనీ వరకు రూ.1.98 కోట్ల నాబార్డు నిధులతో మంజూరైన రోడ్డు పనులకు సువాడ గ్రామం వద్ద మంగళవారం ఎమ్మెల్యే రెడ్డి శాంతి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పనులకు సంబంధించి టెండర్లు పూర్తి కావడంతో పనులను వెంటనే ప్రారంభించాలని జేఈఈ దుర్గాప్రసాద్‌రావుకు ఆదేశించారు. గత టీడీపీ ప్రభుత్వం ఈ రహదారి పట్టించుకోలేదన్నారు. ఈ ప్రాంత ప్రజలు ఇచ్చిన వినతిమేరకు సీఎం జగన్ దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే నిధులు మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కామక భాగ్యవతి, వైఎస్సార్‌సీపీ మండల ప్రధాన కార్యదర్శి పంకజ్‌దాస్, పార్టీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, పార్టీ నాయకులు జి.రామారావు, అర్జున పాత్రో, గండివలస ఆనందరావు, పాగిరి గోపాల్, లోతుగెడ్డ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ట్యాబ్‌ల పంపిణీ


ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంఈఓ మాధవరావు

జలుమూరు: స్థానిక ప్రభుత్వ పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులకు ఎంఈఓ బి.మాధవరావు మంగళవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. హెచ్‌ఎం మెండ రామారావు, సహిత విద్య ఉపాధ్యాయుడు పి.రమేష్, పి.కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

బొడ్డేపల్లి రాజగోపాలరావు సేవలు చిరస్మరణీయం


రాజగోపాలరావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బొడ్డేపల్లి సత్యవతి

ఆమదాలవలస రూరల్: వ్యవసాయరంగ అభివృద్ధి కృషి చేసిన దివంగత బొడ్డేపల్లి రాజగోపాలరావు సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొడ్డేపల్లి సత్యవతి అన్నారు. మంగళవారం రాజగోపాలరావు జయంతి సందర్భంగా కొత్తరోడ్ జంక్షన్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బసవ షణ్ముఖరావు, నాయకులు లఖినేని సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు మద్దతుగా నిలవాలి


మాట్లాడుతున్న పేరాడ రమేష్

కొత్తూరు: రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా గెలిపించాలని శ్రీకాకుళం పార్లమెంట్ సమన్వయకర్త పేరాడ తిలక్ సోదరుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు పేరాడ రమేష్ కోరారు. కొత్తూరు, మెట్టూరు, బలద, మాతల తదితర గ్రామాల్లోని నాయకులను మంగళవారం కలిశారు. సీఎం జగన్ అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు.

రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్‌గా శశిభూషణరావు


ఆర్డర్ పత్రాన్ని అందుకుంటున్న శశిభూషణరావు

మెళియాపుట్టి: తనను రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించినట్లు మండలంలోని చాపర గ్రామానికి చెందిన కరణం శశిభూషణరావు తెలిపారు. కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఇచ్ఛాపురంలో ప్రమాణస్వీకారం చేశానన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతికి కృతజ్ఞతలు తెలిపారు. ఈయన ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ మండల ఉపకన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

పేదలకు అండ.. వైఎస్సార్‌సీపీ జెండా..


నరసన్నపేట: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, నాయకులు


కొత్తూరు: వైఎస్సార్ విగ్రహానికి పూలమాలు వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


ఎల్.ఎన్.పేట: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

ప్రజలకు సేవ చేయడమే అజెండాగా ఆవిర్భవించిన వైఎస్సార్‌సీపీ సరికొత్త రాజకీయాలకు వేదికగా నిలిచిందని పలువురు ప్రజాప్రతినిధులు అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజల కష్టాలు తెలుసుకొని, పేదల సంక్షేమాన్ని కోరుకుంటున్న గొప్ప మానవతావాది సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని పలువురు కొనియాడారు. పార్టీ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచి పెట్టారు. పలుచోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

\- సాక్షి నెట్‌వర్క్


ఆమదాలవలస: పట్టణ శివారులోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం


పాతపట్నం: ఆస్పత్రి కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి


జలుమూరు: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ గోపి, వైఎస్సార్‌సీపీ నాయకులు


పొందూరు: అంబేడ్కర్ కూడలిలో కేకును కట్‌చేసిన వైఎస్సార్‌సీపీ నాయకులు


సారవకోట: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


మెళియాపుట్టి: వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కార్పొరేట్‌కు దీటుగా సర్కారు విద్య

- నాడు–నేడుతో సుందరంగా ప్రభుత్వ పాఠశాలలు
- విద్యారంగం అభివృద్ధిపై సీఎం జగన్ ప్రత్యేక శ్రద్ధ
- ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

ఆమదాలవలస: విద్యార్థులు అద్వితీయమైన ప్రతిభ చాటుతూ ఉన్నత స్థాయికి చేరుకోవాలనే మంచి ఉద్దేశంతో కార్పొరేట్ సంస్థలకు దీటుగా సర్కారీ విద్యను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని మెట్టక్కివలసలో గల మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా రూ.44 లక్షలతో నిర్మాణం పూర్తిచేసుకున్న అదనపు తరగతి గదులను మంగళవారం ప్రారంభించారు.


టీచర్లు, విద్యార్థినులతో స్పీకర్ తమ్మినేని సీతారాం

ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ సీఎం జగన్ విద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. బాలికలు విద్యలో రాణించినప్పుడే ఉన్నతమైన సామాజిక ప్రగతి సాధ్యం అవుతుందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. విద్యాలయాల్లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. నాడు–నేడు కార్యక్రమం ద్వారా సర్కారీ విద్యా సంస్థలు సుందరంగా తయారయ్యాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు గతం కంటె గణనీయంగా పెరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవి, ఎంఈఓ రాజేంద్రప్రసాద్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, మాజీ కౌన్సిలర్లు దుంపల శ్యామలరావు, బొడ్డేపల్లి అజంతాకుమారి, దుంపల చిరంజీవిరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కూసుమంచి శ్యామ్ ప్రసాద్, పార్టీ నాయకులు రవి కాంత్, ముత్తా విజయ్, మామిడి రమేష్ కుమార్, సంపతిరావు రామారావు, కుప్పిలి సత్యనారాయణ, పొన్నాడ చిన్నారావు, నున్నగాపుల చిన్నారావు, బొడ్డేపల్లి రమణమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంతటి గౌరవం ప్రజలతోనే వచ్చింది

- మబగాం వాసిగా ఎల్లప్పుడూ గర్వపడుతూనే ఉంటా..
- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్
- స్వగ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి అపూర్వ స్పందన

పోలాకి: ఈ రోజు ధర్మాన కుటుంబం ఇంతటి గౌరవం పొందుతుందంటే ముమ్మాటికీ ప్రజల ద్వారానే వచ్చిందని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. స్వగ్రామమైన మబగాంలో జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకుడు ధర్మాన రామలింగంనాయుడు ఆధ్వర్యంలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణదాస్ మాట్లాడుతూ మబగాం వాసిగా ఎల్లప్పుడూ గర్వపడుతూనే ఉంటానన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దయతో ఉపముఖ్యమంత్రి వంటి ఉన్నత పదవులు చేపట్టినా ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులోనే ఉన్నానని గుర్తుచేశారు. ఎక్కడైనా చిన్న, చిన్న పొరపాట్లు జరిగి ఉంటే ఏమరపాటులోనో, లేక సరైన సమాచారం లేకనో తప్ప వ్యక్తిగతంగా ఎవరినీ బాధించాలన్న మనస్తత్వం తనది కాదన్నారు. మబగాంతోపాటు చుట్టు పక్కల గ్రామాలవారు ఎప్పుడూ తమవెంటే ఉన్నారని, భవిష్యత్‌లో కూడా ఉంటారనే నమ్మకం ఉందన్నారు. టీడీపీ నాయకులు చేస్తున్న ప్రచారం ఎన్నికల ఫలితాలు తరువాత తేటతెల్లమవుతుందన్నారు. జిల్లాలో అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా కొనసాగుతున్న నేను మళ్లీ ఆ రికార్డును బ్రేక్ చేసి మరింత ఎక్కువ మెజార్టీతో గెలుపొందేలా అందరి మద్దతు కావాలని కోరారు. తొలిత గ్రామదేవత ఆశీస్సులు తీసుకుని గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. గ్రామంలో నిర్మాణం చేపట్టిన రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్, అంగన్‌వాడీ కేంద్రం, సీసీ రహదారితోపాటు అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు కణితి కృష్ణారావు, నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళీ, పార్టీ నాయకులు ధర్మాన లక్ష్మణదాస్, చింతు రామారావు, కలగదండు తాతారావు, కోట అప్పారావు, బగ్గు రమణయ్య, బెండి శ్రీనివాసరావు, అల్లు అసిరినాయుడు తోపాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

ఇంటింటికీ వెళ్లి వైద్య సేవలు అందించాలి

సరుబుజ్జిలి: గ్రామాల్లో వైద్య సిబ్బంది ప్రతిరోజు ఇంటింటికీ వెళ్లి ప్రజల బాగోగుల గురించి తెలుసుకోవాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి బి.సంతోష్‌కుమార్ సూచించారు. ఆస్పత్రిలో వైద్య సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహించారు. వెల్‌నెస్ సెంటర్లలోని సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. హైరిస్క్ గర్భిణులను గుర్తించి ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించాలన్నారు.

స్పీకర్‌ను కలిసిన డీఆర్‌డీఏ పీడీ

ఆమదాలవలస: శాసనసభాపతి తమ్మినేని సీతారాంను శ్రీకాకుళం జిల్లా డీఆర్‌డీఏ పీడీ పెద్దింటి కిరణ్‌కుమార్ మంగళవారం ఆమదాలవలసలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈయన మన్యం జిల్లా నుంచి ఇటీవల శ్రీకాకుళం బదిలీపై వచ్చారు. స్పీకర్‌తో పలు అంశాలను చర్చించారు.

జగనన్నకు అక్కచెల్లెమ్మలే అండ

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: మహిళా సాధికరతకు పెద్దపీట వేసి, ప్రతి ఇంటిలో నవరత్న వెలుగులు నింపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మహిళలందరూ అండగా నిలవాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి పిలుపునిచ్చారు. పాతపట్నం మార్కెట్ యార్డ్‌లో నాల్గో విడత వైఎస్సార్ చేయూత సంబరాలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నాలుగు విడతల్లో పాతపట్నం మండలంలోని 5,347 మంది మహిళలకు రూ.10,02,56,250 కోట్లు చేయూత డబ్బులు ఖాతాల్లో జమయ్యాయన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా సీఎం జగన్ పరిపాలన సాగిస్తున్నారన్నారు. కుటిల రాజకీయాలు చేసేందుకు టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తులు పెట్టుకున్నాయన్నారు. మళ్లీ మంచి జరగాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగనన్నను గెలిపించాలని కోరారు. డ్వాక్రా మహిళలు తయారు చేసిన స్టాళ్లను పరిశీలించారు. మహిళలతో కలిసి సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. థ్యాంకూ సీఎం సార్ అంటూ మహిళలు ప్లకార్డులు ప్రదర్శించి నినాదాలు చేశారు. మండలంలోని 18 గ్రామ సచివాలయాలకు చెందిన 606 మంది మహిళలకు ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాలను ఎమ్మెల్యే అందజేశారు. ఎంపీడీఓ రామకృష్ణరాజు, ఏపీఎం మనోరత్నం, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు శారద, శ్రీదేవి, ఎంపీపీ దోర సావిత్రమ్మ, ఏఎంసీ చైర్మన్, వైస్‌చైర్మన్లు అర్జునుడు, తాతయ్య, పార్టీ మండల అధ్యక్షుడు ప్రదీప్, సచివాలయ మండల కన్వీనర్ సూర్యం, బి.నారాయణమూర్తి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొనారు.


చేయూత నమూనా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

అభివృద్ధికి పెద్దపీట

- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

నరసన్నపేట: గ్రామాల అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇచ్చారని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను మంగళవారం ప్రారంభించారు. నరసన్నపేట పంచాయతీ పరిధిలోని పురుషోత్తంనగర్ కాలనీలోని రూ.20 లక్షలతో నిర్మించిన మూడు సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ కాలనీలో నూతనంగా నిర్మించనున్న కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేశారు. శివనగర్ కాలనీలో రూ.10 లక్షలతో నిర్మించిన రోడ్డు, సీసీ డ్రైన్‌ను, కలాసీ కాలనీలో రూ.3.50 లక్షలతో నిర్మించిన డ్రైనేజీని, కుమ్మరవీధిలో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను, వైఎస్సార్ కాలనీ కూడలిలో రూ.5 లక్షలతో నిర్మించిన ప్రయాణీకుల విశ్రాంత భవనాన్ని ప్రారంభించారు. ఉర్లాంలోని జగనన్న కాలనీని పలువురు లబ్ధిదారులు గృహప్రవేశాలు చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణచైతన్య పాల్గొని ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ రంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, నరసన్నపేట సర్పంచ్ బూరల్లి శంకర్, వైఎస్సార్‌సీపీ నాయకులు లుకలాపు రవి, బార్ల వేణుగోపాలరావు, పోలాకి నర్సింహమూర్తి, నడిమింటి శాంతారావు, సతివాడ రామినాయుడు, పోలాకి రమణయ్య, డేవిడ్, అల్లు అసిరినాయుడు, రువ్వ వాసు, పతివాడ గిరీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


పురుషోత్తంనగర్ కాలనీలో రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

విద్యుత్ సమస్య పరిష్కరించండి

సారవకోట: మండలంలోని సత్రాం గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను పరిష్కరించాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు తంగి రమణ కోరారు. తమ గ్రామంలో గత కొన్ని రోజులుగా విద్యుత్ సరఫరా పూర్తిస్థాయిలో లేకపోవడంతో మంచినీటి పథకం మోటార్లు కాలిపోయాయన్నారు. తాగునీటి సరఫరా జరగకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. విద్యుత్ సిబ్బంది తగిన చర్యలు తీసుకుని సరఫరాను పునరుద్ధరించాలని కోరారు.

నిర్వాసితుల త్యాగఫలమే జిల్లా సస్యశ్యామలం

కొత్తూరు: వంశధార నిర్వాసితుల త్యాగఫలమే నేడు జిల్లా సస్యశ్యామలానికి కారణమని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని మెట్టూరు కూడలి వద్ద మంగళవారం ఎమ్మెల్యే రెడ్డి శాంతిని అభినందించారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నిర్వాసితులకు అదనపు ప్యాకేజీ కింద రూ.216.71 కోట్లు మంజూరు చేశారు. నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేను నిర్వాసితులు, వైఎస్సార్‌సీపీ నాయకులు అభినంద సభ ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి సీఎంను చేయాలని కోరారు. మెట్టూరులో కూడలి వరకు నిర్వాసితులు భారీ ర్యాలీగా వెళ్లి ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సారిపల్లి ప్రసాదరావు, పీఏసీఎస్ చైర్మన్ సూర్యనారాయణ, బూర్లె శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కామక భాగ్యవతి, కుంచాల రత్నాలు, వైకుంఠరావు, బొడ్డేపల్లి భాస్కరరావు, యర్లంకి ధర్మారావు, అల్లు శంకరరావు, రాంప్రసాద్, భాస్కరరావు, రెడ్డి రామారావు, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే రెడ్డి శాంతిని సత్కరిస్తున్న నిర్వాసితులు, నాయకులు

పేదోడి సొంతింటి కల నెరవేర్చాం

- టిడ్కో గృహ హక్కు పత్రాలను అందజేసిన స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస: రాష్ట్రంలోని పేదల సొంతింటి కలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. స్థానిక జగ్గుశాస్త్రులపేట టిడ్కో గృహ సముదాయాల వద్ద లబ్ధిదారులకు హక్కుపత్రాలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ టిడ్కో గృహాలను నెలరోజుల్లో పూర్తిస్థాయి నివాసయోగ్య సౌకర్యాలతో లబ్ధిదారులకు అధికారులు అందజేస్తారన్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పూర్తిస్థాయిలో సిద్ధం చేసిన రెండు బ్లాక్‌లలో గృహ ప్రవేశాలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మున్సిపాలిటీ పరిధి 17, 18వ వార్డులను అనుసంధానం చేసే సీసీ రోడ్డు, సీసీ కాలువను 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.15 కోట్లతో నిర్మాణం చేపట్టారు. ఈ రహదారిని స్పీకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో టిడ్కో డైరెక్టర్లు కె.గోవిందరావు, కృష్ణమోహన్, మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.


జగ్గుశాస్త్రులపేటలో గృహ హక్కు పత్రాలు అందజేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

రూ.50 వేల ఆర్థికసాయం

కొత్తూరు: మండలంలోని గూనభద్ర గ్రామ సచివాలయంలో వీఆర్వోగా పనిచేస్తున్న గొర్లె రమేష్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. తోటి ఉద్యోగికి తమవంతు సహకారంగా మండలంలోని వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు రూ.50 వేలు సేకరించారు. రమేష్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం మంగళవారం గొట్టిపల్లి వెళ్లి ఆర్థికసాయం అందజేశారు.

శ్రీముఖలింగేశ్వరుని హుండీ ఆదాయం రూ.7.55 లక్షలు

జలుమూరు: శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా గత నాలుగు రోజులకు గాను శ్రీముఖలింగేశ్వరుని హుండీ ఆదాయం రూ.7,55,558 వచ్చిందని ఆలయ చైర్మన్ బసవ వెంకట రమణ మంగళవారం తెలిపారు. ప్రత్యేక టికెట్లు, కేశఖండన, పుస్తకాలు, ఫొటోలు తదితరవి పాలక మండలి, అర్చకులు, భక్తుల సమక్షంలో లెక్కించినట్లు తెలిపారు. ఈఓ పి.ప్రభకరరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.